www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 సంచిక: 138 హైదరాబాద్ బుధవారం 06-08-2025 పేజీలు: 05 ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## పారిశుధ్య కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**స్వచ్ఛ భారత్ షార్టఫిల్మ్ ప్రేమియర్ షో**
**దర్శకుడు బాబు మహారాజ్**

**సిద్దిపేట పవర్:**

పారిశుధ్య కార్మికుల కొరకు వారిని వారి శ్రమని గుర్తించే అంశం మీద గ్రామం,రాష్ట్రం నుంచి దేశ స్థాయి వరకు వారికి ప్రభుత్వ ఉద్యోగుల రిత్య వారికీ ప్రభుత్వ ఉద్యోగులుగా రిక్రూట్మెంట్ చేసుకొని వాళ్ళలాగే వీళ్ళకి జీత బత్యాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బంజేరుపల్లి గ్రామంలో విజవంతంగా స్వచ్ఛ భారత్ షార్టఫిల్మ్ ప్రేమియర్ షో నిర్వహించడం జరిగిందని గ్రామ ప్రజలు తక్కువ సంఖ్యలో హాజరైన ఎక్కువ మందిని ఆకట్టుకునేలా ఉందని తెలియజేయడం. మాకు మా టీం సభ్యులందరికి ఆనందకరమైన విషయమని,ఈ నెల 5తారీకున తల్వార్ తాత టీవీ యూట్యూబ్ ఛానల్ లో విడుదల అవుతుందని దర్శకుడు బాబు మహారాజ్ సంతోషంతో వ్యక్తం చేసారు.




# కాళేశ్వరం నివేదిక అసెంబ్లీలో పెట్టు కడగేస్తాం..

- హరీష్ రావు కీలక వ్యాఖ్యలు
- రాజకీయ కక్షతో కాళేశ్వరం నివేదిక విడుదల
- "650 పేజీల పూర్తి నివేదిక అసెంబ్లీలో పెట్టండి"
- కాళేశ్వరం వరప్రదాయిని, తప్పు కాంగ్రెస్‌దే
- "మైక్ కట్ చేయకుండా మాట్లాడనివ్వాలి".. అసెంబ్లీకి సవాల్



**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):**

కాళేశ్వరం ప్రాజెక్టుపై వచ్చిన తాజా నివేదికను మాజీ మంత్రి హరీష్‌రావు తీవ్రంగా ఖండించారు. గత 20 నెలలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనను "గాలికి వదిలేసి" రాజకీయ కక్షలు సాధించేందుకే కమిషన్‌లను ఏర్పాటు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. డబ్బులు దంచుకోవడానికీ, ప్రతిపక్షాలపై కేసులు పెట్టడానికీ ఈ కమిషన్‌లు సాధనంగా మారాయని అన్నారు.

హరీష్‌రావు మాట్లాడుతూ, "పార్లమెంట్ ఎన్నికల ముందు ఒక రిపోర్ట్, బీఆర్ఎస్ రాజతోత్సవ సభ ముందు ఒక రిపోర్ట్, స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఇంకో రిపోర్ట్.. ఇవన్నీ కుట్రలో భాగం. మాకు నోటీసులు రాకముందే మీడియాకు లీకులు ఇచ్చారు. 60 పేజీల రిపోర్ట్ కుట్రతో బయట పెట్టారు. అసలు 650 పేజీల రిపోర్ట్‌ను

మిగతా 2వ పేజీలో..



## కాళేశ్వరం నివేదిక లీకులను పట్టించుకోం

- కాళేశ్వరంలో అవినీతి స్పష్టంగా ఉంది
- బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదు
- నివేదిక అసెంబ్లీలో పెట్టాకే స్పందిస్తాం : బీజేపీ చీఫ్

2

## బీఆర్ఎస్ ఫ్యామిలీపై గువ్వల బాలరాజు కీలక వ్యాఖ్యలు

- కేసీఆర్ ఫ్యామిలీ కొంత బాధలో ఉంది.. నేను బాధ పెట్టదల్చుకోలేదు
- బీఆర్ఎస్‌కు రెండ్రోజుల క్రితమే రాజీనామా చేశాను
- బీజేపీలో చేరుతానని కావాలనే ప్రచారం చేస్తున్నారు
- కాంగ్రెస్‌లోకి రావాలని పెద్ద పెద్ద నేతలు అడుగుతున్నారు
- సీఎం రేవంత్ రెడ్డి కూడా మా నియోజకవర్గానికి చెందినవారే. -గువ్వల బాలరాజు



2

## నా తమ్ముడికి మంత్రి పదవి ఇచ్చే స్థితిలో లేను..

- రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):**

మంత్రి పదవి విషయంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. మంత్రి పదవిపై రాజగోపాల్ రెడ్డికి హామీ ఇచ్చిన విషయం తనకు తెలియదని చెప్పారు. ఢిల్లీ పర్యటనలో

మిగతా 2వ పేజీలో..



## ఎవరి కాళ్లో పట్టుకోవాల్సిన అవసరం నాకు లేదు

- ఎల్బీ నగర్ నుంచి పోటీ చేసి ఉంటే మంత్రి పదవి వచ్చేదన్న కోమటిరెడ్డి
- మంత్రినైతే బాగుంటుందని మునుగోడు ప్రజలు కోరుకుంటున్నారని వ్యాఖ్య
- వేరే పార్టీల నుంచి వచ్చిన వారికి కూడా మంత్రి పదవులు ఇచ్చారని విమర్శ
- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

2





## జర్నలిస్ట్ అక్రమ నిర్బంధంపై సీపీకి జర్నలిస్టుల పిర్యాదు

- శాంతిభద్రతల పరిరక్షణలో జర్నలిస్టుల సహకారం అవసరం
- మెరుగైన సమాజం కోసం కలిసి పని చేయాలన్న సీపీ సీవీ ఆనంద్
- సున్నితమైన అంశాల వార్తా ప్రసారంలో సంయమనం పాటించాలని సూచన

3

# ఎత్తిపోతలు.. ఉత్తమాటలు!..




- 8 గంటలు కూడా నడపకుండా నిలిపివేసిన సర్కారు
- కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి చుక్కనీటిని కూడా ఎత్తిపోయకుండా గతానికి మించి పంటలు పండించామని గత సీజన్‌లో గొప్పలు చెప్పిన కాంగ్రెస్ సర్కారు, ఇప్పుడు చేతులెత్తేసినట్టు కనిపిస్తున్నది.
- 122 కి.మీ వరద కాలువలో 29 కిలోమీటర్లే నీళ్లు
- అంతలోనే చేతులు దులుపుకొన్న కాంగ్రెస్ ప్రభుత్వం
- పంటలకు నీళ్లు వస్తాయనుకున్న రైతుల ఆశలపై నీళ్లు
- ఇప్పటికే నీళ్లు రాక, నార్లు వేయక నష్టపోతున్న రైతులు
- పైన ప్రాజెక్టులు వెలవెల.. దిగువన గోదావరి గలగలా
- మేడిగడ్డ నుంచి 1.40 లక్షల క్యూసెక్కుల నీళ్లు దిగువకు

2



## ఈవీఎం వద్దు.. బ్యాలెట్ పేపర్ ముద్దు

- బీహార్ లో జరిగిన లోపాలను అరికట్టకపోతే, రేపు తెలంగాణలో జరిగే ప్రమాదం ఉంది
- బీహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచే బ్యాలెట్ విధానం తీసుకురావాలి
- కార్ గుర్తును పోలిన గుర్తులను తక్షణమే తొలగించాలి
- కేంద్ర ఎన్నికల సంఘంతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భేటీ

**ఢిల్లీ , (సిద్దిపేట పవర్):**

భారతదేశంలో ఇకపైన జరిగే ప్రతి ఎన్నిక బ్యాలెట్ పేపర్ విధానంలోనే జరగాలని డిమాండ్ చేశారు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. బ్యాలెట్ విధానాన్ని బీహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచే ప్రవేశ పెట్టాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కేటీఆర్ కోరారు. ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘం ఆహ్వానం మేరకు బిఆర్ఎస్ నేతల బృందం కేటీఆర్ నేతృత్వంలో ఈసీ

మిగతా 2వ పేజీలో..



## ఈవీఎం వద్దు.. బ్యాలెట్ పేపర్ ముద్దు

**మొదటిపేజీ తరువాయి**

అధికారులతో సమావేశం అయింది. దేశంలో ఎన్నికల వ్యవస్థ, నూతన సంస్కరణలు, ఎన్నికల నియమావళి వంటి అంశాలపై కేంద్ర ఎన్నికల సంఘం దేశంలోని అన్ని రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహిస్తుంది. అందులో బాగానే టిఆర్ఎస్ పార్టీని సమావేశానికి ఆహ్వానించింది.

కేంద్ర ఎన్నికల సంఘంతో జరిగిన సమావేశంలో బిఆర్ఎస్ బృందం పలు కీలక అంశాలను ప్రస్తావించింది. ముఖ్యంగా ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో దేశాలు బ్యాలెట్ ద్వారా ఎన్నికలు నిర్వహిస్తున్నాయని గుర్తుచేసింది.. భారత్ లో ఈవీఎంల ద్వారా జరుగుతున్న ఎన్నికల పట్ల అనుమానాలు వ్యక్తమవుతున్న పరిస్థితుల్లో, ఈవీఎంలను పక్కనపెట్టి బ్యాలెట్ విధానాన్ని తీసుకురావాలని కోరారు. నవంబర్ లో జరిగే బీహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచే బ్యాలెట్ విధానాన్ని ప్రవేశపెట్టాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరినట్లు కేటీఆర్ తెలిపారు. అంతేకాదు ఎన్నికలు వస్తే చాలు రాజకీయ పార్టీలు అడ్డగోలు వాగ్దానాలు చేస్తున్నాయని, వాటిని అధికారంలోకి వచ్చాక అమలు చేయకపోతే చర్యలు కూడా తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని కోరింది బిఆర్ఎస్.

మరోపక్క బీహార్ లో జరిగిన ఓట్ల జాబితా సమగ్ర సర్వేపై కూడా కేంద్ర ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించినట్టు తెలిపారు. ముఖ్యంగా ఓట్లు తొలగించేటటువంటి ప్రక్రియను బూత్ స్థాయి నుంచి అన్ని రాజకీయ పార్టీలను అఖిలపక్షంగా ఏర్పాటు చేసి పారదర్శకంగా నిర్వహించాలన్నారు. అనర్హుడికి ఒక ఓటు వచ్చినా సరే, ఏ ఒక్క అర్హుడు కూడా ఓటు కోల్పో వద్దన్నారు కేటీఆర్. ఎన్నికల గుర్తులు నుంచి తమ పార్టీ సింబల్ అయిన కార్ గుర్తును పోలి ఉన్న గుర్తులను తక్షణమే తొలగించాలని.. గతంలో జరిగిన పలు ఎన్నికల్లో పోలివున్న గుర్తులవల్ల తమ పార్టీ అభ్యర్థులు నష్టపోయారని కేటీఆర్ గుర్తు చేశారు..



## కాళేశ్వరం నివేదిక అసెంబ్లీలో పెట్టు కడగేస్తాం..

**మొదటిపేజీ తరువాయి**

అసెంబ్లీలో పెట్టండి, చీల్చి చెండాడుతాం," అని అన్నారు.

కమిషన్ ఇచ్చిన నివేదికలో కేంద్ర ప్రభుత్వాన్నే తప్పు పట్టినట్లు ఉందని హరీష్ విమర్శించారు. "కమిషన్ ఒకవైపే విని ఇచ్చిన రిపోర్ట్ ఇది. ఇది ట్రాష్, బేస్‌లెస్. గతంలో ఇందిరా గాంధీ, చంద్రబాబు మీద వచ్చిన రిపోర్టులు న్యాయస్థానాల్లో నిలబడలేదు. ఇవి కూడా నిలబడవు," అన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు వరప్రదాయని అని హరీష్ స్పష్టం చేశారు. "కేసీఆర్‌ను వ్యక్తిగతంగా ఇబ్బంది పెట్టేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నారు. కానీ నిజం ఏమిటంటే, సర్ ఆర్థర్ కాటన్‌ను ఎలా పూజిస్తారో, భవిష్యత్తులో కేసీఆర్‌ను కూడా అలాగే పూజిస్తారు. సీఎం రేవంత్‌కి ఇది తెలుసు. అందుకే మొన్న గంధమల్ల ప్రాజెక్టుకు కొబ్బరికాయ కొట్టాడు," అని అన్నారు.

తమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్టు పెట్టడమే కాంగ్రెస్ చేసిన పెద్ద తప్పు అని హరీష్ ఆరోపించారు. "ఆ నిర్ణయాన్ని మార్చి మెడిగడ్డకు తీసుకెళ్లిన విషయాన్ని సీడబ్ల్యూసీ కూడా ఆమోదించింది. కాళేశ్వరం డిపిఆర్‌లో అన్నీ క్లియర్‌గా చెప్పాం. నీళ్లు లేక మార్పులు చేయాల్సి వస్తుందని బహిరంగంగానే ప్రకటించాం. కేబినెట్ నిర్ణయం ప్రకారమే ఇది జరిగింది. 2016 జూన్ 3న కేబినెట్ ఆమోదించింది," అని గుర్తు చేశారు.

అసెంబ్లీలో ఈ అంశంపై పూర్తి వివరణ ఇస్తామని హరీష్ సవాల్ విసిరారు. "మీకు దమ్ముంటే మైక్ కట్ చేయకుండా మాట్లాడనివ్వాలి. ఆధారాలతోనే చర్చిస్తాం. ఇవాళ కోడిగుడ్డు మీద ఈకలు పీకుతున్నట్లుగా ఆరోపణలు చేస్తున్నారు. తెలిస్తే ఇంకా ఆధారాలు సేకరించేవాళ్లం," అని వ్యాఖ్యానించారు. "ఈ నివేదికలు వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే, రాజకీయ కక్షలు తీర్చుకోవడానికే," అని హరీష్ తేల్చి చెప్పారు.



## కాళేశ్వరం నివేదిక లీకులను పట్టించుకోం

- **కాళేశ్వరంలో అవినీతి స్పష్టంగా ఉంది**
- **బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదు**
- **నివేదిక అసెంబ్లీలో పెట్టాకే స్పందిస్తాం : బీజేపీ చీఫ్**

**హైదరాబాద్, (సిద్ధిపేట పవర్):**

తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై విచారణ కమిషన్ నివేదిక హాట్ టాపిక్‌గా మారింది. అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం ముదురుతున్న వేళ, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు ఈ అంశంపై స్పందించారు. నివేదిక లీకులపై తమకు ఎలాంటి ఆసక్తి లేదని ఆయన స్పష్టం చేశారు. "ప్రభుత్వం కమిషన్ నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తర్వాతే మేము స్పందిస్తాం. ఇప్పుడే బయటకు వస్తున్న ఈ నివేదిక ప్రభుత్వానిదా? లేక కాంగ్రెస్‌దా?" అని ఆయన ప్రశ్నించారు.

బీజేపీ మొదటి నుంచే కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని చెబుతోందని రాంచందర్ రావు గుర్తు చేశారు. ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవకతవకలపై సీబీఐ విచారణ జరగాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల విషయంలో నిజమైన చిత్తశుద్ధి చూపడం లేదని ఆయన విమర్శించారు. ముఖ్యంగా బీసీ జాబితాలో ముస్లింలను కలపకూడదని, ఇది బీసీలకు అన్యాయం అవుతుందని ఆయన పెద్దపల్లిలో స్పష్టం చేశారు. ప్రస్తుతం మీడియాలో చక్కర్లు కొడుతున్న నివేదిక లీకులపై బీజేపీ ఎలాంటి వ్యాఖ్యలు చేయబోదని రాంచందర్ రావు తెలిపారు. "ప్రభుత్వం అసెంబ్లీలో పూర్తి నివేదికను ప్రవేశపెట్టిన తర్వాతే మా అభిప్రాయాన్ని వెల్లడిస్తాం," అని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం నివేదికను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటోందని ఆయన ఆరోపించారు. "ప్రజలకు వాస్తవాలు తెలిసేలా పూర్తి వివరాలతో నివేదికను అసెంబ్లీలో ఉంచాలి," అని రాంచందర్ రావు డిమాండ్ చేశారు.

# ఎత్తిపోతలు.. ఉత్తమాటలు!..

- **8 గంటలు కూడా నడపకుండా నిలిపివేసిన సర్కారు**
- **కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి చుక్కనీటిని కూడా ఎత్తిపోయకుండా గతానికి మించి పంటలు పండించామని గత సీజన్‌లో గొప్పలు చెప్పిన కాంగ్రెస్ సర్కారు, ఇప్పుడు చేతులెత్తేసినట్టు కనిపిస్తున్నది.**
- **122 కి.మీ వరద కాలువలో 29 కిలోమీటర్లే నీళ్లు**
- **అంతలోనే చేతులు దులుపుకొన్న కాంగ్రెస్ ప్రభుత్వం**
- **పంటలకు నీళ్లు వస్తాయనుకున్న రైతుల ఆశలపై నీళ్లు**
- **ఇప్పటికే నీళ్లు రాక, నార్లు వేయక నష్టపోతున్న రైతులు**
- **పైన ప్రాజెక్టులు వెలవెల.. దిగువన గోదావరి గలగలా**
- **మేడిగడ్డ నుంచి 1.40 లక్షల క్యూసెక్కుల నీళ్లు దిగువకు**

**హైదరాబాద్, (సిద్ధిపేట పవర్):**




హుజూరాబాద్ : కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి చుక్కనీటిని కూడా ఎత్తిపోయకుండా గతానికి మించి పంటలు పండించామని గత సీజన్‌లో గొప్పలు చెప్పిన కాంగ్రెస్ సర్కారు, ఇప్పుడు చేతులెత్తేసినట్టు కనిపిస్తున్నది. ఈ నెల 3న ఎల్లంపల్లి నుంచి ఎత్తిపోతలను ప్రారంభించిన 8 గంటల్లోనే పంపును నిలిపివేసింది. క్షేత్రస్థాయిలో సాగునీరు కావాలని రైతులు ఆందోళన చేస్తున్నా, ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నది. నిరుడు వానలు పడి ఎల్లంపల్లి నుంచి ఎత్తిపోసి గొప్పలు చెప్పుకున్నా ప్రభుత్వానికి ఈసారి ఆ అవకాశం లేకుండా పోయింది. ఈ పరిస్థితుల్లో కాళేశ్వరం నుంచి ఎత్తిపోయడం ఒక్కటే మార్గంగా కనిపిస్తున్నా కాంగ్రెస్ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నది. మరో వారంలో వానలు పడకుంటే వేలాది ఎకరాల్లో పంటలు ఎండిపోయే ప్రమాదం ఉన్నది. రైతులు భారీగా పెట్టుబడులను నష్టపోయే ముప్పు పొంచి ఉన్నది.

**గంటలు నడుపకుండానే బ్రేక్**

కాళేశ్వరం నీళ్లిచ్చి రైతులను ఆదుకోవాలని బీఆర్ఎస్ కొద్ది రోజులుగా సర్కారుపై ఒత్తిడి పెంచింది. ఆదివారం ఎల్లంపల్లి నుంచి సర్కా రు ఎత్తిపోతల ప్రక్రియ చేపట్టింది. ఎల్లంపల్లి నుంచి కరీంనగర్ జిల్లా రామడుగు మండలం లక్ష్మీపూర్ గాయత్రీ పంపుహౌస్ ద్వారా ఎత్తిపోసేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం మొత్తం ఏడు పంపులు ఏర్పాటు చేసింది. ఒక్కో పంపు ద్వారా రోజుకు 3,500 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోసేలా చర్యలు తీసుకున్నది. ఏడు పంపు ల ద్వారా రోజుకు రెండు టీఎంసీల నీటిని ఎత్తిపోసేలా ఏర్పాట్లు చేసింది. గతంలో ఆ మేరకు నీటిని కూడా ఎత్తిపోసింది. మధ్యమానేరు ప్రాజెక్టు నుంచి కొండపోచమ్మ రిజర్వాయర్ వరకు, వరదకాలువ 122 కి.మీ పొడవునా నీటిని నింపింది. చెరువులు, కుంటలను మం డుటెండల్లోనూ మత్తడి దూకించింది. ప్రస్తుత సీజన్‌కు సాగునీటి కోసం రైతుల నుంచి డి మాండ్ పెరుగుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నెల 3న ఎత్తిపోతల ప్రక్రియ చేపట్టింది. ఒక్క పంపునే ఆన్‌చేసి.. కేవలం 8 గంటలే నడిపించింది. కేవలం 0.1 టీఎంసీ నీటిని ఎత్తిపోసి నిలిపివేసిన తీరుపై రైతుల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**29 కిలోమీటర్లకే పరిమితం**

ఎల్లంపల్లి నుంచి నీటిని మధ్యమానేరుకు తరలిస్తారని అందరూ భావించారు. కానీ, సర్కారు అందుకు విరుద్ధంగా వ్యవహరించింది. ఈ నెల 3న ఎత్తిపోసిన నీటిని వరదకాలువకే పరిమితం చేసింది. అదీ 29 కి.మీమేర కు మాత్రమే నిల్వ ఉండేలా చూసింది. నిజానికి వరదకాలువ మొత్తం పొడవు 122 కి.మీ కాగా, ఎల్లంపల్లి నుంచి గాయత్రీ పంపుహౌస్ ద్వారా ఎత్తిపోసే నీరు వరదకాలువ 99.02 కి.మీ వద్ద కలుస్తాయి. ఇక్కడి నుంచి మధ్యమానేరు ప్రాజెక్టుకు నీళ్లు వెళ్లాలంటే.. 102వ కి.మీ వద్ద ఏర్పాటు చేసిన క్రాస్ రెగ్యులరేటర్ (గేట్లు) ఎత్తాల్సి ఉంటుంది. వీటిని మూసివేస్తే ఎగువకు ఎస్సారెస్పీ వైపు నీళ్లు వెళ్తాయి. ఎస్సారెస్పీ పునర్జీవ పథకం కింద అప్పటి ప్రభుత్వం, గాయత్రీ పంపుహౌస్ ద్వారా ఎత్తిపోసే నీటిని ఎస్సారెస్పీ వరకు తరలించేందుకు జగిత్యాల జిల్లా మల్యాల మండలం రాంపూర్ (వరద కాలువ 73వ కి.మీ) వద్ద మొదటి పంపుహౌస్, ఇబ్రహీంపట్నం మండలం రాజేశ్వర్‌రావుపేట (వరద కాలువ 34 కి.మీ) వద్ద రెండో పంపుహౌస్, నిజామాబాద్ జిల్లా ము ప్కాల్ మండలం (0.10 కి.మీ) వద్ద మూడో పంపుహౌస్ ఏర్పాటు చేసింది. పునర్జీవ పథ కం కింద రోజుకో టీఎంసీ చొప్పున రెండు నెలల పాటు 60 టీఎంసీల కాళేశ్వరం జలాలను ఎస్సారెస్పీకి ఎత్తిపోయాలన్న లక్ష్యంతో వీటిని ఏర్పాటు చేసింది. ఇన్ని సౌకర్యాలున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నెల 3న కేవలం 8 గంటలే పంపు నడిపింది. 102వ కి.మీనుంచి 73వ కి.మీ వరకే మీటర్ ఎత్తున నిల్వ ఉండేలా ఎత్తిపోసి చేతులు దులుపుకొన్నది.

**మేడిగడ్డతో సంబంధం లేకున్నా**

ప్రస్తుత పరిస్థితుల్లో మేడిగడ్డ బరాజ్‌తో సంబంధం లేకుండా కన్నెపల్లి పంపుహౌస్ ద్వారా మోటర్లు ఆన్‌చేసి రోజుకు రెండు టీఎంసీల నీటిని ఎత్తిపోసుకోవచ్చని అధికారులు, సాగునీటి రంగ నిపుణులు చెప్తున్నారు. కానీ, ఇక్కడి నుంచి నీటిని ఎత్తిపోస్తే కేసీఆర్‌కు పేరొస్తుందన్న ఉద్దేశంతో సర్కారు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. కాళేశ్వరం నుంచి నీరు ఎత్తిపోయకపోవడం ఒకెత్తయితే ఎల్లంపల్లికి ఇన్ ఫ్లో లేకపోవడం మరో ఎత్తు. ఈ పరిస్థితుల్లో ఎగువన ఉన్న ప్రాజెక్టులు వెలవెలబోతున్నా యి. మధ్యమానేరు సామర్థ్యం 27.55 టీఎంసీలుకాగా ప్రస్తుతం 7 టీఎంసీలే ఉన్నాయి. లోయర్‌మానేరు డ్యాం సామర్థ్యం 24.034 టీఎంసీలు కాగా 6 టీఎంసీలే ఉన్నాయి. అన్నపూర్ణ, ఎగువమానేరులోనూ నీరు అడుగంటిపోయాయి. ప్రస్తుతం శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కూడా ఇన్‌ఫ్లో భారీగా తగ్గింది. దీనివల్ల ఎస్సారెస్పీ నుంచి వరదకాలువ ద్వారా ప్రాజెక్టులకు నీళ్లు వచ్చే పరిస్థితులు కనిపించడం లేదు. ఎగువన ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు అడుగంటిపోయి సాగునీళ్లిచ్చే పరిస్థితి లేదు. ఇప్పటికే చాలాచోట్ల రెండోసారి నారు పోసినా నీళ్లు లేక రైతులు నష్టపోయారు. పలు చోట్ల నాట్లు వేసినా పొలాలు నెర్రెలు బారుతున్నాయి.

**కాళేశ్వరమే శరణ్యం**

నిరుడు వానలు విస్తరంగా పడటం వల్ల ఎల్లంపల్లి నుంచి నీటిని ఎత్తిపోసే వీలు కలిగింది. కానీ, తాజా పరిస్థితులు అందుకు అనుకూలంగా లేవు. కాళేశ్వరం నుంచి ఎత్తిపోతలే శరణ్యమన్న పరిస్థితి ఉన్నది. ఎల్లంపల్లి సామర్థ్యం 20.175 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 12 టీఎంసీల నీరే నిల్వ ఉన్నది. ఇక్కడి నుంచి హైదరాబాద్‌కు నీటిని పంపాలంటే 9 టీఎంసీల వరకు ప్రాజెక్టులో ఉండాలని అధికారులు చెప్తున్నారు. ఎల్లంపల్లికి ఇన్‌ఫ్లో వచ్చే ప్రధాన సోర్సులైన కడెం, గోదావరి నుంచి వరద రావడం లేదు. ప్రస్తుతం ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో నిల్‌గా ఉన్నది. ఇప్పుడు ఎల్లంపల్లి నిండే పరిస్థితి కనిపించడం లేదు. తాజా పరిస్థితులను నిశితంగా చూస్తే ఎల్లంపల్లి నుంచి ఎగువకు ఒకటి, రెండు టీఎంసీలకన్నా ఎత్తిపోసే పరిస్థితుల్లేవు. ఈ క్రమంలో కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ వద్ద ప్రస్తుతం 1.40 లక్షలకు పైగా క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉన్నది. ఈ నీరంతా నిత్య సముద్రం పాలవుతున్నది.

**నీళ్లు రాలే.. నారే వేయలే**

కాలువ పక్కనే నాకు వ్యవసాయ బావి ఉన్నది. ఈ సారి నీళ్లు రాక ఎండిపోయింది. నాట్లు వేయకపోవడంతో పోసిన నారు ముదిరిపోయింది. కేసీఆర్ ఉన్నప్పుడు మొగులు వైపు జూడలే. వర్షం రాని రాకపోని నీళ్లు వస్తయన్న భరోసా ఉండే. ఇప్పుడు మళ్లీ కథ మొదటికి వచ్చినట్టు అయింది. నారు పోసిన పైసలు పాయే. వరి పంట వేయకపోతిమి. మా కుటుంబం ఎట్ల బతుకాలే. ఎట్ల తినాలే. నాకు నాలుగు ఎకరాలుంది. ఒక్క గుంట కూడ నాటు వేయలే. మేం ఏం అడుగుతున్నం? ఇంత నీళ్లు ఇవ్వమనేగదా? గా మాత్రం జెయ్యకపోతే ఇంకెందుకు?

**– మొగిలి, రైతు (హుజూరాబాద్ మండలం)**



## బీఆర్ఎస్ ఫ్యామిలీపై గువ్వల బాలరాజు కీలక వ్యాఖ్యలు

- **కేసీఆర్ ఫ్యామిలీ కొంత బాధలో ఉంది.. నేనూ బాధ పెట్టదల్చుకోలేదు**
- **బీఆర్ఎస్‌కు రెండ్రోజుల క్రితమే రాజీనామా చేశాను**
- **బీజేపీలో చేరుతానని కావాలనే ప్రచారం చేస్తున్నారు**
- **కాంగ్రెస్‌లోకి రావాలని పెద్ద పెద్ద నేతలు అడుగుతున్నారు**
- **సీఎం రేవంత్ రెడ్డి కూడా మా నియోజకవర్గానికి చెందినవారే. -గువ్వల బాలరాజు**

**హైదరాబాద్, (సిద్ధిపేట పవర్):**

అవినీతి ఆరోపణలు, వరుస విచారణలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్ తగిలింది. నాగర్‌కర్నూల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సోమవారం పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఆయన ఫ్యాక్స్ ద్వారా తన రాజీనామా పత్రాన్ని పార్టీ అధినేత కేసీఆర్‌కు పంపించారు.

మంగళవారం ఆయన మరోసారి ఈ రాజీనామాపై స్పందించారు. వ్యక్తిగత కారణాలతోనే పార్టీకి రాజీనామా చేసినట్లు స్పష్టం చేశారు. ఈనెల 2న తన రాజీనామా సమర్పించానని, కాళేశ్వరం నివేదిక వెలువడిన తర్వాత రాజీనామా చేశానని చెప్పడం సరైందికాదని వ్యాఖ్యానించారు. తన లేఖలో ఎక్కడా అసంతృప్తిని వ్యక్తం చేయలేదని అన్నారు. కేసీఆర్ ఫ్యామిలీ కొంత బాధలో ఉంది.. నేనూ బాధ పెట్టదల్చుకోలేదన్నారు గువ్వల బాలరాజు.

మారిన రాజకీయ పరిస్థితుల కారణంగా జాతీయ రాజకీయాల్లో అడుగుపెట్టాలని నిర్ణయించుకున్నట్లు బాలరాజు వెల్లడించారు. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో తాను సూత్రధారి కాదని, కేవలం పాత్రధారినేనని స్పష్టం చేశారు. కేసీఆర్ సూచన మేరకే ఆ ఘటనకు తాను వెళ్లినట్లు తెలిపారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనం గురించి తాను ఎప్పుడూ మాట్లాడలేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్‌లోకి రావాలని పెద్ద పెద్ద నేతలు అడుగుతున్నారని, సీఎం రేవంత్ రెడ్డి కూడా మా నియోజకవర్గానికి చెందినవారే అని ఆయన అన్నారు. ఇంకా ఏ పార్టీలో చేరాలన్నది నిర్ణయించలేదని, తన అనుచరులు, జిల్లా ప్రజల అభిప్రాయాల ప్రకారం త్వరలోనే నిర్ణయం ప్రకటిస్తానని తెలిపారు.

## నా తమ్ముడికి మంత్రి పదవి ఇచ్చే స్థితిలో లేను..

**మొదటిపేజీ తరువాయి**

ఉన్న వెంకట్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. తన సోదరుడికి మంత్రి పదవి ఇచ్చే స్టేజిలో తాను లేనని స్పష్టం చేశారు.

మంత్రి పదవి విషయంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. మంత్రి పదవిపై రాజగోపాల్ రెడ్డికి హామీ ఇచ్చిన విషయం తనకు తెలియదని చెప్పారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న వెంకట్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. తన సోదరుడికి మంత్రి పదవి ఇచ్చే స్టేజిలో తాను లేనని స్పష్టం చేశారు.

రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవిపై కేంద్ర పెద్దలు ఇచ్చిన హామీ గురించి తనకు తెలియదని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మంత్రి పదవిపై హైకమాండ్ నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. సీఎంతో మాట్లాడి దీనిపై నిర్ణయం తీసుకుంటారని పేర్కొన్నారు. కేబినెట్‌లో తాను సీనియర్ మంత్రి అయినప్పటికీ హైకమాండ్ నిర్ణయమే కీలకమని చెప్పారు. సీఎం, పీసీసీ చీఫ్ కలిసి పదవులపై నిర్ణయం తీసుకుంటారని అన్నారు. తాను మంత్రి పదవి ఇచ్చే.. ఇప్పించే పరిస్థితుల్లో లేనని తెలిపారు. అంతా హైకమాండ్, రాష్ట్ర నాయకత్వం చూసుకుంటుందని అన్నారు. నేనే కాదు, ఎవరూ ఈ విషయంలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేశారు.

**మంత్రి పదవి కోసం ఎవరి కాళ్లూ పట్టుకోను: రాజగోపాల్ రెడ్డి**

అంతకుముందు నల్గొండలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలోకి వచ్చినప్పుడు మంత్రి పదవి ఇస్తానని అన్నారని గుర్తుచేశారు. భువనగిరి ఎంపీ స్థానం గెలిచినప్పుడూ కూడా అదే మాట చెప్పారని అన్నారు. కానీ ఇప్పుడు పార్టీలు మారిన వాళ్లకు, తనకంటే చిన్నవారికి పదవులు ఇచ్చారని తెలిపారు. . మంత్రి పదవి ఇస్తారా ఇవ్వరా.. మీ ఇష్టం అని అన్నారు. ఎవరి కాళ్లూ మొక్కి నేను పదవులు తెచ్చుకోగదలచుకోలేదని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. దిగజారి బతకడం నాకు తెలియదని అన్నారు. మనసు దిగజార్చుకుని బతకడం ఇక నావల్ల కాదంటూ అసహనం వ్యక్తం చేశారు.

తన స్వార్థం కోసం పదవి అడగడం లేదని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. రాజకీయాల్లో పదవులు అడ్డం పెట్టుకుని సంపాదించుకోవాలని లేదని అన్నారు. మునుగోడు ప్రజల కోసం ఎంత దూరమైనా వెళ్తానని అన్నారు. రాజగోపాల్ రెడ్డికి మునుగోడు ప్రజలు, వాళ్ల సంక్షేమం కోసం కావాలన్నారు.



# ఎవరి కాళ్లో పట్టుకోవాల్సిన అవసరం నాకు లేదు

- **ఎల్బీ నగర్ నుంచి పోటీ చేసి ఉంటే మంత్రి పదవి వచ్చేదన్న కోమటిరెడ్డి**
- **మంత్రినైతే బాగుంటుందని మునుగోడు ప్రజలు కోరుకుంటున్నారని వ్యాఖ్య**
- **వేరే పార్టీల నుంచి వచ్చిన వారికి కూడా మంత్రి పదవులు ఇచ్చారని విమర్శ**

**హైదరాబాద్, (సిద్ధిపేట పవర్):**

మంత్రి పదవిపై తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎల్బీ నగర్ నుంచి పోటీ చేసి ఉంటే తనకు మంత్రి పదవి వచ్చేదని... కానీ, నియోజకవర్గ ప్రజల కోసం మునుగోడు నుంచి పోటీ చేశానని చెప్పారు. తనకు మంత్రి పదవి వస్తే అది ప్రజలకే ఉపయోగపడుతుందని అన్నారు. మంత్రి పదవి కావాలా? మునుగోడు ప్రజలు కావాలా? అని అడిగితే... తనకు మునుగోడు ప్రజలే కావాలని చెబుతానని తెలిపారు.

తాను మంత్రినైతే మంచి జరుగుతుందని మునుగోడు ప్రజలు భావిస్తున్నారని చెప్పారు. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి, తన జూనియర్లకు కూడా మంత్రి పదవులు ఇచ్చారని... ఎవరి కాళ్లో మొక్కి మంత్రి పదవి తెచ్చుకోవాల్సిన అవసరం తనకు లేదని అన్నారు. తన నియోజకవర్గ ప్రజలు తలదించుకునే పని ఏనాడూ చేయనని చెప్పారు.





## నర్మెట్టలో కొత్తరాతి యుగం నాటి కంకణ శిల

**నంగునూరు, ఆగస్టు5 ( సిద్దిపేట పవర్)**

సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలంలోని నర్మెట్టలోని పాటిగడ్డ మీద మంగళవారం కొత్త రాతి యుగం నాటి పనిముట్టును ఔత్సాహిక చరిత్ర పరిశోధకుడు, కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యుడు, నంగునూరుకు చెందిన కొలిపాక శ్రీనివాస్ గుర్తించారు. పాటి గడ్డ మీద పరిశీలిస్తున్న సమయంలో ఈ పనిముట్టు లభించిందని శ్రీనివాస్ తెలిపారు. ఈ పనిముట్టు గుండ్రగా ఉండి మధ్యలో రంధ్రం ఉందన్నారు. ఈ పనిముట్టును కంకణ శిల అంటారని చెప్పారు. ఈ పనిముట్టు ద్విభుజాకారంలో ఉండి 7 సెం.మీ.ల ఎత్తు, 5 సెం.మీ.ల వెడల్పు, 4 సెం.మీ. మందం కల్గి మధ్యలో రంధ్రం కల్గి ఉన్నదని చెప్పారు. కింది వైపు నూరిన ఆనవాళ్లు ఉంటే అది రాతి గొడ్డలి అని పిలుస్తారని తెలిపారు. రంధ్రం మధ్యలో కట్టెను అమర్చి గొడ్డలిగా పూర్వ మానవులు వాడుకునే వారని తెలిపారు. ఈ పని ముట్టులు అలాంటిది ఏం లేకపోవడం వల్ల దీనిని ఆ కాలంలో బరువులు తూయడానికి ఉపయోగించారని చెప్పవచ్చు అన్నారు. ఈ పని ముట్టు కొత్త రాతి యుగం చివరి దశ కాలం క్రీస్తు పూర్వం 2500 నాటిది అయి ఉంటుందని తెలిపారు. దీని వయసు సుమారు 4,500 సంవత్సరాలు ఉంటుందని వివరించారు.



## త్వరలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ముఖ్యమంత్రిచే ప్రారంభం

**సిద్దిపేట 05 ఆగస్టు (సిద్దిపేట పవర్)**

నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో 300 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని జిల్లా కలెక్టర్ కె హేమావతి తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ నంగునూరు మండలంలోని నర్మెట్ట లో గల ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని సందర్శించి ఫ్యాక్టరీ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం ఉద్యానవన శాఖ, ఆయిల్ ఫెడ్, రెవెన్యూ, విద్యుత్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం కార్యక్రమంకలదని ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు త్వరగా పూర్తిచేయాలని సూచించారు. టెంపరరీ హెలిప్యాడ్ నిర్మించాలని, ముంద్రాయి నుండి నంగునూరు వరకు రోడ్డుకు ఇరువైపుల చిన్న చిన్న చెట్ల పొదలను తొలగించి క్లియర్ చేయాలని, ఫ్యాక్టరీ అప్రోచ్ రోడ్డు, ఫ్యాక్టరీ లోపల రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలని, ఫ్యాక్టరీలో భూమిని చదును చేసి రోడ్డు వెంట మొక్కలను నాటలని, బహిరంగ సభ ఏర్పాటు, వాహనాల పార్కింగ్ ఏర్పాటు, ప్రోటోకాల్ ప్రకారం అతిధుల ఆహ్వానం, స్టేజి డెకరేషన్, స్క్రీన్ లను ఏర్పాటు చేసి ఆయిల్ ఫామ్ రైతుల విజయగాధలు, ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణం పైన వీడియోల ప్రదర్శన, నిరంతర విద్యుత్ సరఫరా, వీఐపీలకు, సభకు వచ్చే రైతులకు వసతులు తదితర అన్ని ఏర్పాట్లను పక్కాగా చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమా అగ్రవాల్, జిల్లా ఉద్యానవన అధికారి సువర్ణ, ఆయిల్ఫెడ్ మేనేజర్ సుధాకర్ రెడ్డి, ఫామ్ ఆయిల్ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపారాణి, ఎస్ఇ ఎలక్ట్రిసిటీ, ఇఇ పంచాయతీరాజ్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బి డిఇ, నంగునూరు తాసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

## మిరుదొడ్డి టీం బీ జె R ఆర్ యూత్ 2k25 శనివారం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు... అధ్యక్షులుగా గుడ్డోల్ల లక్ష్మణ్

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ ఆగస్టు 5 ప్రతినిధి**



ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్, పెద్దమాతరి అజయ్, కోశాధికారి నితిన్,దీపక్ రాజ్ ప్రధాన కార్యదర్శి సాయి, తరుణ్ కార్యదర్శి వరుణ్ సలహాదారులు మహేష్, నర్సింలు, స్వామి, కనకరాజ్ ప్రధాన సభ్యుడు శివకృష్ణ, తోపాటు యూత్ సభ్యులను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులు గుడ్డోల్ల లక్ష్మణ్ మాట్లాడుతూ తనను టీం బీ.జె. ఆర్ యూత్ అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు యూత్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈసారి జరిగే వినాయక నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు యూత్ సభ్యులతోపాటు మిరుదొడ్డి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు పాల్గొన్నారు.




## దుబ్బాకలో ఘనంగా అంతర్జాతీయ సహకార దినోత్సవ వేడుకలు

**దుబ్బాక, సిద్దిపేట పవర్ న్యూస్ 05 ఆగస్టు:**

దుబ్బాక పట్టణ పరిధిలోని దుబ్బాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో నా బర్డ్ అధ్యర్యంలో దుబ్బాక పిఎసిఎస్ చైర్మన్ కైలాస్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాల్వ నరేష్ సమక్షంలో అంతర్జాతీయ సహకార దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిగా నాబర్డ్ డిడియం నిఖిల్ రెడ్డి,సంగారెడ్డి ఏజిఎమ్ కే. చంద్ర శేఖర్ రెడ్డి,దుబ్బాక డీసీసీబీ బ్యాంక్ మేనేజర్ ప్రవీణ్, డైరెక్టరు లు గజబింకర్ బాలరాజ్ గుండవెల్లి ఎల్లారెడ్డి ప్రభాకర్ రెడ్డి చేలుకల మధుసూదన్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.నాబార్డ్ డీడీఎం మాట్లాడుతూ రైతులకు అగ్రికల్చర్ లోన్ లపై అవగాహన కలిగించడం జరిగిందని.అలాగే సొసైటీని అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు.

# రుణం వసూలు పై ఐడీఎఫ్ సీ ఫస్ట్ బ్యాంకు నిర్వాకం..

- అద్దెకు ఉన్నవారిపై దాష్టీకం.. బలవంతంగా గెంటివేత
- బ్యాంకు దురాగాతాలపై జాతీయ మానవ హక్కుల కమిషను, రాష్ట్ర మహిళా కమిషన్ కు ఫిర్యాదు

**సికింద్రాబాద్, ఆగస్ట్ 05 ( సిద్దిపేట పవర్) :**

ఐడీఎఫ్ సీ బ్యాంకు తమకు బాకీ ఉన్న గృహ రుణాన్ని వసూళు చేసేందుకుగాను ఓనర్ తీసుకున్న రుణంతో సంబందం లేని ఇంట్లో కిరాయికి ఉన్న వారిపై తమ ప్రతాపం చూపెడుతూ... బలవంతంగా ఖాళీ చేయించి దాష్టికానికి ఒడిగట్టిన అంశంపై జాతీయ మానవ హక్కుల కమిషన్ కు ఓ మహిళ ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి.... సికింద్రాబాద్ సెకండ్ బజార్ లోని 8-3-108లోనివాసం ఉండే ఓ వ్యక్తి ఐడీఎఫ్ సీ ఫస్ట్ బ్యాంకు వద్ద గృహ రుణం తీసుకున్నారు. అయితే ఇంటి యజమాని రుణాన్ని తగిన సమయంలో చెల్లించలేదు. దీంతో ఐడీఎఫ్సీ బ్యాంకు అధికారులు ఇంటి యజమానికి నోటీసులు ఇచ్చి కిరాయికి ఉండే వాళ్లకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. కిరాయిదారులు కోర్టుకు వెళితే తమకు ఇబ్బంది అవుతుందని ఉద్దేశ్య పూర్వకంగా బ్యాంకు అధికారులు వ్యవహరించారు. అయితే జూలై 30వ తేదీన పోలీసు బలగాలతో బ్యాంకు అధికారులు అక్కడికి చేరుకున్నారు. వచ్చి రాగానే యజమాని ఇంటిని సీజ్ చేసి అందులో కిరాయికి ఉన్న వారిపై జులుం ప్రదర్శించారు. 3వ ఫ్లోర్లో లో ఉండే చెన్నమ్మ అనే మహిళకు రెండు నెలల క్రితం మేజర్ సర్జరీ జరిగి విశ్రాంతి తీసుకుంటుంది. అలాగే 75 ఏళ్ల వృద్ధురాలు కాలుకు ప్రాక్చర్ అయి ఇంట్లోనే ఉంటుంది. కానీ బ్యాంకు అధికారులకు ఇవన్నీ చూపించినా. తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని నెత్తినోరు మొత్తుకున్నా తమకు సంబంధం లేదని పట్టించుకోకుండా మార్కెట్ పోలీసులతో బలవంతంగా ఖాళీ చేయించారు. తమ కూతురు చదువుకుంటుందని పుస్తకాలు ఉన్నాయని చెప్పినా వినకుండా కట్టుబట్టలతో ఇంటి నుంచి బయటకు పంపించారు. ఇప్పుడు ఇద్దరు పేషంట్లతో ఆ కుటుంబం రోడ్డు మీదకు వచ్చింది. కిరాయికి ఉండే వ్యక్తులకు నోటీసులు ఇవ్వాల్సి ఉన్నా, ఇంటి రుణంతో వాళ్లకు సంబంధం లేదన్నారు. అన్ని నిబంధనలు ఉల్లంఘించి ఇలా కట్టుబట్టలతో పేషంట్లను రోడ్డుపై పడేశారని,గృహ సామాగ్రిని మొత్తం ఇంట్లోనే పెట్టి సీజ్ చేశారని మానవ హక్కుల ఉల్లంఘనలకు పాల్పడిన బ్యాంకు అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని చెన్నమ్మ అనే మహిళ జాతీయ మానవ హక్కుల కమిషన్ తో పాటు రాష్ట్ర మహిళా కమిషన్ కు మంగళవారం ఫిర్యాదు చేశారు.



### జర్నలిస్ట్ అక్రమ నిర్బంధంపై
## సీపీకి జర్నలిస్టుల పిర్యాదు

**శాంతిభద్రతల పరిరక్షణలో జర్నలిస్టుల సహాకారం అవసరం**
**మెరుగైన సమాజం కోసం కలసి పని చేయాలన్న సీపీ సీవీ ఆనంద్**
**సున్నితమైన అంశాల వార్తా ప్రసారంలో సంయమనం పాటించాలని సూచన**

**సికింద్రాబాద్, ఆగస్ట్ 05 ( సిద్దిపేట పవర్) :**

సికింద్రాబాద్ బిగ్ టీవీ జర్నలిస్ట్ నర్సింగ్ రావును అన్యాయంగా నిర్బందించడంతో పాటు ఛోటా న్యూస్ యాప్ పైన కేసును నమోదు చేయడంపైన జర్నలిస్టులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సీనియర్ జర్నలిస్టులు, నార్త్ జోన్ జర్నలిస్టుల ప్రతినిధి బృందం మంగళవారం హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ను కలిసి పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సీపీ స్పందిస్తూ ..కేసును తొలగిస్తామని హామీ నివ్వడంతో పాటు మరొక్కసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని చెప్పారు. సీపీ మాట్లాడుతూ... సమాజంలో శాంతి భద్రతలను కాపాడడంలో పోలీసుల పాత్రతో పాటు జర్నలిస్టుల సహాకారం కూడా ఎంతైనా అవసరమని తెలిపారు. వార్తా ప్రసారంలో సంయమనం పాటించాలని, వీడియోల ప్రసారంలోను సున్నితమైన అంశాల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సీపీ స్పందన పట్ల జర్నలిస్టులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పలు ప్రముఖ మీడియా సంస్థల ప్రతినిధులు గోపి యాదవ్, నగేష్, కునాల్, సురేష్, రత్న కుమార్, రాఘవ, ప్రవీణ్, నార్త్ జోన్ జర్నలిస్టులు రమేష్, నర్సింగ్, శ్రీకాంత్, బాలకృష్ణ, నరేష్, వంశీ, వాసు, మల్లికార్జున్, శ్రీనివాస్, భాగ్యనగర్ జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షుడు సత్యం, ప్రధాన కార్యదర్శి చందు, పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి రూ. 20, 000 వేల ఆర్థిక సహాయం అందజేత

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :**



జగదేవపూర్ మండలంలోని తిగుల్ గ్రామానికి చెందిన రైతు బునారి నరేందర్ హాత్మహత్యకు గురైయ్యారు. విషయం తెలుసుకున్న సూర్యాపేట జిల్లా పెన్ ఫహాడ్ మండలం లింగాల గ్రామానికి చెందిన గార్లపాటి శివారెడ్డి తిగుల్ గ్రామానికి వచ్చి స్థానిక పి ఏ సి యస్ డైరెక్టర్ కామల్ల భూమయ్యతో కలిసి వారీ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆడబిడ్డ పేరున రూ.20,000/వేల ఆర్థిక సహాయం అందజేశారు. మృతుని కుటుంబానికి ఒక కూతురు ఇద్దరు కుమారులు ఉన్నారు.విరితోపాటుగా ఉప సర్పంచ్ ఐలయ్య యూత్ నాయకులు మహేందర్ రెడ్డి కరుణాకర్ రెడ్డి మనోజ్ నిఖిల్ రెడ్డి లోకేష్ తదితరులు ఉన్నారు.




## రాజ్యాధికారంతోనే ముదిరాజ్ ల సర్వతోముఖాభివృద్ధి

**నంగునూరు, ఆగస్టు 05 (సిద్దిపేట పవర్)**

రాజ్యాధికారంతోనే ముదిరాజ్ వర్గాల సర్వతోముఖాభివృద్ధి సాధ్యం అవుతుందని ముదిరాజ్ సంఘం నేతలు అభిప్రాయ పడ్డారు. ముదిరాజ్ సంఘం సమావేశాన్ని మంగళవారం నంగునూరు మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ముదిరాజ్ సంఘం మండల నాయకులు, కుల పెద్దలు పాల్గొన్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగంలో ముదిరాజ్ వర్గం ఎదుగుదల కోసం చేపట్టాల్సిన భవిష్యత్తు కార్యాచరణపై సమావేశంలో చర్చించారు. ప్రభుత్వ పథకాలైన స్వయం ఉపాధి పథకాలతో పాటు, రాయితీ రుణాల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. ఆర్థిక స్వావలంబన కోసం బృంద వ్యాపారాలకు, సహకార సంఘాలకు ప్రభుత్వం రుణాల అందించి ముదిరాజ్ లకు తోడ్పాటును అందించాలని కోరారు. రాజకీయ రంగంలో ముదిరాజుల కు ప్రాతినిధ్యం పెరగాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజ్ అభ్యర్థులను అధిక సంఖ్యలో గెలిచేలా ప్రణాళిక రూపొందించారు. రాజకీయంగా బలంగా మారడానికి వర్గాల మధ్య ఐక్యత ముఖ్యమని పేర్కొన్నారు. ముదిరాజ్ లు అందరూ ఏకతాటిపై నడవాలని సమావేశంలో నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో గౌరబోయిన సంపత్, కొండిల్ల రాజు, శ్రీను, ఎల్లయ్య, రాజయ్య, ఎల్లదాసు, వివిధ గ్రామాల ముదిరాజ్ సంఘాల అధ్యక్షులు, ఆయా గ్రామాల పెద్దలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### పరిసరాల పరిశుభ్రత సంపూర్ణ ఆరోగ్యానికి
## బంగారు బాట

**గజ్వేల్ సబ్ యూనిట్ అధికారి బి.శ్రీనివాస్ కుమార్**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం:**

కుకునూరుపల్లి మండలం పరిధిలోని రిమ్మనుగూడ గ్రామంలో మంగళవారం డ్రైడే గడపగడపకు సందర్శించి, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత సీజనల్ వ్యాధుల పైన, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిధి గా గజ్వేల్ సబ్ యూనిట్ అధికారి బి. శ్రీనివాస్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, వర్షాకాలంలో ముఖ్యంగా సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని వాటి నుండి రక్షణ పొందాలని లేనిచో ప్రాణానికి ప్రమాదము ఇంట్లో ఎవరికైనా జ్వరంతో బాధపడితే వెంటనే ఆశ కార్యకర్తకు గాని సమీపంలో ఉన్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చూపించుకోవాలన్నారు. ముఖ్యంగా మనం వాడే నీటిని వేడి చేసుకుని తాగాలన్నారు.

ఇంటిలోకి దోమలు రాకుండా దోమతెరలు వాడాలని దర్వాజలకు కిటికీలకు దోమలు రాకుండా జాలీలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇంటిలో పాత వస్తువులన్నీ ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, తడిసిన బట్టలు వేసుకోకూడదన్నారు.

వేడివేడి ఆహార పదార్థాలను తినాలని రోడ్డుకి ఇరువైపులా ఉన్నటువంటి ఆహార పదార్థాలకు తినకూడదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెయో ప్రేమ్చంద్ స్థానిక ఏ యన్ యం మంజుల హెల్త్ అసిస్టెంట్స్ దుర్గ గౌడ్ డి. నాగరాజు రిటైర్డ్ ఫీల్డ్ వర్కర్ ఇన్ రమేష్ఆశా కార్యకర్తలు హేమలత

దర్గమ్మ, పంచాయతీ సెక్రటరీ రామకృష్ణ, కారోబార్ శివకృష్ణ, పంచాయతీ సిబ్బంది యాదగిరి స్వామి ,చంద్రవ్వ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఆకతాయిలకు అడ్డాగా పిట్టల బస్తి కమ్యూనిటీ హాల్

**సికింద్రాబాద్, ఆగస్ట్ 05 ( సిద్దిపేట పవర్ ):**

బన్సీలాల్ పేట డివిజన్ ఐడీహెచ్ కాలనీలోని పిట్టల బస్తి కమ్యూనిటీ హాల్ ఆకతాయిలకు అడ్డాగా మారిందని స్థానికులు వాపోయారు. కొందరు కమ్యూనిటీ హాల్ లో మద్యం తాగుతున్నారని, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారిందన్నారు. కొందరు తమ వస్తువులను అందులోనే స్టోరేజ్ చేస్తున్నారన్నారు.అధికారులు స్పందించి, కమ్యూనిటీ హాల్ లోని అక్రమ కార్యకలాపాలకు చెక్ పెట్టి, కమ్యూనిటీ హాల్ తలుపులు కిటికీలు సక్రమంగా బిగించి, బస్తీ వాసులకు అందుబాటులో తేవాలని కోరుతున్నారు.

